బాల విజ్ఞానం

3. కాంతిసాధనాలు

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

అనాగరిక మానవులు కూడా సూర్య చంద్రుల కాంతితో తృప్తిపడక కృత్రిమ కాంతిని వినియోగపరుచుకున్నారు. వారికి గల కాంతి సాధనాలు ముఖ్యంగా మండే కట్టెలు. కాని మండే కట్టెల నుంచి వచ్చే కాంతి అంతగా చెప్పుకోదగినదికాదు. రానురాను రకరకాల తైలాలూ, జంతువుల కొవ్వూ కాంతి సాధనాలుగా ఉపకరించాయి. వీటి ధర్మమా అంటూ కదిలే దీపాలూ, దివిటీలూ వెలిశాయి. రానురాను కిరసనాయిలు (మట్టినూనె) తైలాల స్థానం ఆక్రమించింది. కిరసనాయిలుతో వెలిగే దీపాలకు బర్నర్లు అమర్చి పాశ్చాత్యులు, పొగ లేకుండా కాంతిగా వెలిగే దీపాలను తయారు చేశారు. నాచిన్నతనంలో శాస్త్ర ధనికులనిపించుకునే వారి ఇళ్ళలో "లస్టర్లు" ఉండేవి. వీరు కాంతి బుడ్డి దీపాలకన్న చాలా ఎక్కువే అయినా ఇవి కూడా కిరసనాయిలు దీపాలే.

తర్వాత ప్రజ్వలించే "వత్తి" గల గాస్‌లైట్‌లు వచ్చాయి. 30 ఏళ్ళక్రితం కొంచెం నాగరికుల ఇళ్ళలో మాత్రమే "పెట్రోమాక్స్" దీపాలుండేవి. పెద్ద పెద్ద గాస్‌లైట్‌లను పెళ్ళిళ్ళ ఊరేగింపులకూ, పందిళ్లలోనూ, నాటకాలలోనూ వినియోగించేవారు. ఈ లైట్లలో కిరసనాయిలు ఆవిరిరూపంలో వెలిగి తన వేడిచే "వత్తి"ని ప్రజ్వలింపజేసేది. (ప్రజ్వలనానికి మండటానికి గల తేడాను మరొకసారి జ్ఞాపకం చేసుకోండి.)

తర్వాత విద్యుద్దీపాలుకూడ, ప్రజ్వలనం ద్వారా కాంతి నిచ్చేవే. వాటిలో ఫిలమెంట్ అనే – లోహపుతీగ–ఉంటుంది. విద్యుచ్ఛక్తిచేత అది వేడెక్కి ప్రజ్వలనం పొంది కాంతిని వెదజల్లుతుంది.

కాని వీటన్నిటికన్నా చాలా కాంతివంతమైన లైటు ఆర్క్‌లైటు. దీనితో మనకందరికీ పరిచయం ఉన్నది. ఎందుచేత నంటే మనం చూసే సినిమాలన్నిటిలోనూ ఇది విధిగా ఉంటుంది. దీన్ని ప్రొజెక్టరులో అమర్చి ఆ కాంతిలో ఫిలమును నడుపుతారు. ఆ కాంతి తెర మీద పడినందువల్ల మనం సినిమా చూడగలుగుతాం.

ఆర్క్‌లైట్లలో వచ్చే కాంతి పైన చెప్పిన ఏరకానికి చెందినది కాదు. ఈ లైటులో రెండు కార్బను కాడలుంటాయి. వాటిని ఒకదాని కొకటి తాకేలాగ ఉంచి, బలమైన కరెంటు వాటిలోకి పంపి తరవాత ఆ కార్బను కాడలను కొంచెం ఎడంగా జరిపినట్టయితే వాటి మధ్య కళ్ళు చెదిరిపోయే కాంతి నస్తుంది. ఇలాటి ఆర్క్‌లైట్లను సినిమా స్టూడియోలలో "షూటింగు"కు వాడుతూండే వారు. ఇప్పుడు వీటిఉపయోగం రాను రాను తగ్గిపోతున్నది.

ఇంకొక రకమైన కాంతి కూడా మీలో చాలామంది చూసి ఉంటారు గాని అది ఒక కొత్తరకమైన కాంతి అని మీలో చాలామందికి తెలియక పోవచ్చు. ఈనాడు విద్యుద్దీపాలుగల అనేక ఇళ్ళలో ట్యూబ్ లైట్లుంటున్నాయి. దుకాణాలలోనూ, థియేటర్లలోనూ కూడా వీటిని ఇప్పుడు మనం తరుచుచూస్తాం. ఇవి విద్యుచ్ఛక్తితో వెలుగుతాయన్నమాటేగాని ఈ వెలుగుకు కారణం ప్రజ్వలనంకాదు. ఈ ట్యూబ్‌లైట్లలో ప్రజ్వలించే పదార్థం ఏదీ ఉండదు. ఈ ట్యూబ్‌లలోపలి భాగంలో ఒక రకం పదార్థం పూతపూస్తారు. ట్యూబ్‌లో విద్యుచ్ఛక్తి ప్రవహించగానే ఈ పదార్థం ప్రదీప్తమై ప్రకాశిస్తుంది. ఇలా ప్రకాశించటాన్ని "ఫ్లోరెసెన్స్" అంటారు దాన్నిమనం "ప్రదీప్తి" అందాం.

ముత్యాలు పడే అయిస్టర్ చిప్పలలో కాల్షియం (సున్నములో ఉండే పదార్థం) ఉంటుంది. ఈ అయిస్టర్ చిప్పలను గంధకం (సల్ఫర్)తో కలిపి నూరినట్టయితే కాల్షియమ్ సల్ఫయిడ్‌అనే పదార్థం తయారవుతుంది. దీన్ని కొద్ది సేపు పాలసేపు మంచి కాంతిలో ఉంచి చీకటిలోకి తెచ్చినట్టయితే ఈ పదార్థం ప్రదీప్తి కనబరిచి అందమైన ఊదా – నీలం రంగు వెలుగునిస్తుంది. అదే విధంగా జింక్ సల్ఫయిడ్‌పై ఎక్స్‌రే (కిరణా)లను ప్రసరించినట్టయితే అందమైన ఆకుపచ్చ రంగుగల కాంతినిస్తుంది. (ఎక్స్‌రేలు కంటికి కనబడవు) ఇలాగే ప్రదీప్తమయే "సల్ఫయిడ్"లు ఇంకా అనేకం ఉన్నాయి. వాటిలో గులాబీ రంగుగా, ఎర్రగా, పచ్చగా, తెల్లగా కూడా వెలిగేవి ఉన్నాయి.

మనం ఇళ్ళలోనూ దుకాణాలలోనూ వాడే ట్యూబ్‌లైట్ల లోపల ప్రదీప్తమయే పూతతో బాటు ఒకజడవాయువును కూడా ప్రవేశపెడతారు. ఈ జడవాయువు విద్యుచ్ఛక్తి ప్రేరణచేత అల్ట్రావయొలెట్ (అదృశ్య) కిరణాలను వెదజల్లుతుంది. ఆకిరణాలచేత ప్రదీప్తమై "ట్యూబ్" వెలుగుతుంది. ఈ ట్యూబ్‌లైట్లలో "డే లైట్" రకం ఉన్నాయి. ఇవి పగటిపూట ఉండే కాంతిని పోలిన కాంతి నిస్తాయి.

ఈ ట్యూబ్ లైట్లు ధనికులకే పనికి వస్తాయనుకోకండి. ఎందుచేత నంటే కొనటానికివి మామూలు బల్బులకన్న ఖరీదే అయినప్పటికీ ఇది మామూలు బల్బులకన్న చాలా తక్కువ కరెంటు ఉపయోగిస్తాయి. దీనికి కారణం లేకపోలేదు. మామూలు బల్బుల కాంతిలో ఉండేవేడి (అదృశ్య కిరణాల)తో పోలిస్తే ఈ ట్యూబ్ లైట్ల కాంతిలో నాలుగోవంతు వేడి మాత్రమే ఉంటుంది. అందుచేత విద్యుచ్ఛక్తి అదృశ్య కిరణాల రూపంలో ఆటే వృథా పోదు. అదీగాక ఈ లైట్లకాంతి, కంటికి సుఖంగా ఉంటుంది. నీడలు పడవు.

మన నగరాలలో ఇంకొక రకం దీపాలు ఇప్పుడిప్పుడు వాడుతున్నారు. వీటిని మెర్క్యురీ (పాదరసం) దీపాలంటారు. బెజవాడవద్ద రోడ్డు నంతేనపై ఉండే ఈ దీపాలు ఎంతో చూడముచ్చటగా ఉంటాయి ఈ దీపాలు చూడటానికి బల్బుల రూపంలో ఉన్నా వీటిలో ప్రదీప్తమయేది ఆవిరి రూపంలో ఉన్న పాదరసమూ, సోడియమ్ అనే లోహ వాయువూనూ. పాదరసంవాయువుతో బాటు జింకు, కాడ్మియమ్ మొదలైన లోహాలను కూడా వాయురూపంలో కలిపి ఇంలాటి బల్బులలోనించవచ్చు. ఇలాంటివి రహదార్లపై ఉంచటానికి తగిఉంటాయి.

ఇంతవరకు మనం అనుకున్న దీపాలేవీ సూర్యకాంతిని మించేవి కావు. కాని సూర్యకాంతిని మించే కృత్రిమ దీపం ఒకటి శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. శిలా స్ఫటికం (క్వార్ట్జ్)తో ఒక చిన్న గొట్టం (ట్యూబ్) చేసి అందులో పాదరసాన్ని ఆవిరి (వాయు) రూపంలో ఎక్కువ ఒత్తిడిలో ఉంచుతారు. ఈ ట్యూబ్‌లోకి విద్యుత్తును పంపినట్టయితే దేదీప్యమైన కాంతితో ప్రకాశిస్తుంది.

ఒకరకం కాంతినీ, మరొక రకం కాంతినీ పోల్చటానికిగాను శాస్త్రవేత్తలు ఒక నల్లటి వస్తువును ఆకాంతిలో ఉంచి అది ఎంతవేడెక్కేదీ చూస్తారు. ఈ వేడెక్కించే శక్తిని "కలర్ టెంపరేచర్"అంటారు. "కలర్ టెంపరేచర్"ను కొలవటానికి కెల్విన్ ఉష్ణమానాన్ని వాడతారు. ఈమానం ప్రకారం బల్బులకాంతి 2,900 డిగ్రీలు, ఆర్క్‌లైట్లు 3,600 డిగ్రీలు, సూర్యకాంతి 5,400 డిగ్రీలు, పైనచెప్పిన పాదరసం గొట్టం కాంతి 10,000 డిగ్రీలు — సూర్యకాంతికి, దాదాపు రెట్టింపు!

మెదక్ జిల్లా నర్సాపురం తాలూకా కొట్టాల గ్రామంలో బడిస్థాపించే నిమిత్తం కమ్యూనిస్టుపార్టీ వారు ప్రత్యేక కృషి సలిపారు. గ్రామప్రజల సహకారంతో పాఠశాలకై ఒక ఇల్లును ఏర్పాటుచేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు వసతి సౌకర్యంకూడా ఏర్పాటు చేశారు.

అబద్ధాలు చెపితే....!!

శ్రీమతి సత్యవతి సీతారామ్

అన్న అన్న యంద నన్ను
చిన్న చెల్లి పిలువగాను
వెనుక జూచి "ఏమిటమ్మ"
యనుచు అడిగినాను నేను.
గోముగాను పాపయంత
గడియారము చూపించుచు
"టిక్కు టిక్కుమనుచు నుండు
ఒక్కసారియైన యుండ
దూరకొనుచు, అంతేగాదు
తిరుగు ముళ్ళు గిరగిరనూ
ఎవరుచేతు రన్న దాని
వివరించుము" యనుచు పల్కె.
కథలు ఏమొ ఆగిపోయె
సోదె ఏమొ పెరిగిపోవు
అని తలచిన నేను యపుడు
వినిపించితి పాపకిటుల :
"ముద్దుగులుకు పాప నొకతె
మొద్దు మాంత్రికుం డొకండు
చేతబట్టి దానిలోన
మూతవేసె చిట్టితల్లి.
అక్కడొక్క మీటయుండు
నొక్కుచుండు పాప ఎపుడు
అందువలన ఆడుచుండు
అందముగా తిరుగుచుండు."
చిన్ని చిన్నీ ఊహలతో
చిరునవ్వుల మురిపాలతో
లోనికేగె పాప, మనసు
లోన ఏదో తలచుకొనుచు.
కొంత వడికి కథను నేను
సాంతముగా పూర్తిచేసె
ఏమి తోచనందునను
రాము యింటి కేగినాను.
పిచ్చపాటి కబురులెన్నో
ఇచ్చి పచ్చినటుల చర్చ
చేసినాము, తరలి నేను
చేరవస్తి నాదు గృహము.
గడపలోన అడుగు పెట్ట
గానె పాప ఎదురువచ్చి
"ఏమి యున్న యట్లంటివి
గడియారములోన
కానరాదు ఏది కూడ
నా మాటను నమ్మకున్న
నా వెనుకగ రమ్ము నీవు"
అనుచు నన్ను పట్టలాగ
వెనుకబోయి చూచినాను,
చక్కని నా గడియారము
ముక్కలుగా పడియుండెను.
బూజిదపాలయ్యెనయ్యె
పదియారుల రూప్యంబులు.
"ఏది యందులోన
చూపుమున్న తొందరగా"
యనెడి పాప పలుకు వినగ
కనుల నీరు నిండె నాకు.
పెద్దవార లబద్ధములు
పల్కరాదు విన్నలతో
తెలియకున్న కలుగు కీడు
తెలియ నలయు తప్పకుండ.

సభను భగ్నం చేసేందుకైయత్నం

హుస్నాబాదు, ఫిబ్రవరి 3

కరీంనగరం తాలూకా హుస్నాబాదులో ఎనిమిది 31 న కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన జరుగుతున్న సభను భగ్నం చేయడానికై కొంతమంది స్థానిక కాంగ్రెసువాదులు ప్రయత్నించారు. సభలో శాసనసభ్యులు శ్రీ జి. హనుమంత రాజేశ్వరరావు, చొప్పారావు ఉపన్యసిస్తున్నప్పుడు, ఉపన్యాసాలు సాగకుండా ఈ కాంగ్రెసు వాదులు ప్రశ్నలు వేసి అల్లరిచేయడానికి ప్రయత్నించారు. కాని సభికులు వీరి ఆటలు సాగనీయలేదు.

సభకు శ్రీ గుండి దామోదరరావు అధ్యక్షత వహించారు. ఉపన్యాసకులు శ్రీ అక్కన్నపేట చొక్కారావు జోక్యన్యాయాన్ని ఖండించారు. సభానంతరం ముల్కనూరు దళంవారు బుర్రకథ, శ్రీ మల్లేశం గొల్లకథ చెప్పారు. సభకు చుట్టుపట్ల గ్రామాలనుంది 3 వేలమంది ప్రజలు వచ్చారు.

రేకుమట్ల

సూర్యాపేట తాలూకా రేకుమట్ల గ్రామంలో శ్రీ గాలి వీరయ్య సూర్యాపేట పట్టణ కమిటీ కార్యదర్శి అధ్యక్షతన మూసి ప్రాజెక్టు రోడ్డు గ్యాంగు వర్కర్లకు సమావేశం జరిగింది. 50 మంది హాజరయ్యారు. సెలబేతాలు సక్రమంగా కావాలనీ, ఆదివారం సెలవులు అనులు జరపాలనీ తీర్మానించారు.

ఉక్కు కవచం

శ్రీ యం. గోపాలరెడి

(గత సంచిక తరువాయి)

రుద్రపాలుడు త్వరత్వరగా మహారాజు మందిరంలో ప్రవేశించాడు. మహారాజు తనగదిలో మెలకువతోనే వున్నాడు.

"మహారాజా నమస్కారం" అన్నాడు రుద్రపాలుడు. మహారాజు వెనుదిరిగి "మహాటోయ్ రుద్రపాల్ ఏం బంధించేశావా మీ నాయకుణ్ణి" అన్నాడు నవ్వుతూ.

"గదిలోనేని తాళంవేశాను. పిట్టలన్నీ అందులోనే వున్నాయి" అన్నాడు రుద్రపాలుడు.

"గదిలోనా? ఏగదిలో? కొంపదీసి అస్త్రీ విగ్రహంవున్న గదిలో కాదు గదా"అన్నాడు మహారాజు ఆతృతగా.

మహావీర్‌నూ, అతని అనుచరుణ్ణీ గదిలోకి పంపబోయేముందు రుద్రపాలుడు ఆ గదిలోవున్న స్త్రీ విగ్రహాన్ని చూసి వుండటాన "అవును మహారాజా - అందులోనే బంధించాను. ఏం?" అన్నాడు.

"కొంప మునిగింది రుద్రపాల్. ఆ గదిలోంచి ఒక రహస్య మార్గం వుంది. స్త్రీ విగ్రహాన్ని కదిలించితే రహస్య మార్గం కనపడుతుంది" అంటూ మహారాజు గదిలోవున్న గంట మ్రోగించాడు ఒక భటుడు గదిలోకి వచ్చాడు. "సేనాపతిని వున్న పాటునే తక్షణం రమ్మను" అన్నాడు మహారాజు. కొంచెం సేపట్లోనే సేనాపతి వచ్చి మహారాజుకు వినయంగా నమస్కరించాడు.

"సేనాపతీ, తక్షణం ఒక వందమంది సిపాయిల్ని తీసుకుని స్త్రీ విగ్రహం వున్న గదివద్దకు రండి" అంటూ మహారాజులేచి కత్తితీసుకుని గదిలోంచి బయటకు నడిచాడు. రుద్రపాలుడుకూడా మహారాజును అనుసరించాడు. మహారాజూ, రుద్రపాలుడూ స్త్రీ విగ్రహం వున్న గదివద్ద కెళ్ళిన కాసేపటికీ, సేనాపతి సిపాయిలతో సహా వచ్చాడు. తన వద్దవున్న తాళాలతో రుద్రపాలుడు గదితాళం తెరిచాడు. సిపాయిలంతా గది ద్వారంచుట్టూ, లోపలి దొంగలు పారిపోకుండా ఆయుధాలతో సిద్ధంగావున్నారు. సేనాపతి గది తలుపులు కొంచెం తెరిచి లోపలికి చూశాడు. ఆశ్చర్యంతో మహారాజువైపు చూశాడు. మహారాజు కూడ తలుపుసందులోంచి గదిలోకి చూసి ఒక్కసారే తలుపులు పూర్తిగా తెరచాడు. గదిలో ఒక్క వ్యక్తికూడా లేదు.

"రహస్యమార్గంగుండా పారిపోయ్యే వుంటారు" అన్నాడు మహారాజు. "అవును మహారాజా పారిపోయ్యే వుంటారు. మహావీర్ సామాన్యుడు కాడు. అవుతే పేగులు లెక్కపెట్టగల సమర్థుడు" అన్నాడు రుద్రపాలుడు.

"రుద్రపాల్! యిప్పుడు ఎలానయ్యా? ఆ దొంగ మహావీర్ మనమీద కత్తి కడతాడు. వాణ్ణి దక్షలే నాగుపాముపగ మన్నీ నాశనం చేస్తాడు గదా. ఏం చేద్దాం" అన్నాడు మహారాజు.

"మహారాజా మీరేం కంగారు పడకండి. అసలు యిప్పుడు మహావీర్ దగ్గర ఉక్కుకవచం లేదుగా. అసలు కవచం మనదగ్గరే వుంది. నకిలీ ఉక్కుకవచం యిప్పు డతని దగ్గరుంది. ఆ రహస్యం తెల్సుకున్న తర్వాత అతనే మనదగ్గరకొస్తాడు. అప్పుడు సులభంగా బంధించవచ్చు" అన్నాడు రుద్రపాలుడు. మహారాజు కొంచెం సమాధాన పడ్డాడు.

"మహారాజా ఈ గదిలోంచి రహస్య మార్గం వుందన్నారే ఎటువైపునుంచి" అన్నాడు రుద్రపాలుడు.

మహారాజు స్త్రీ విగ్రహం తల తూర్పుదిక్కుగా తిప్పాడు. పడమటి దిక్కుగోడ రెండుభాగాలుగా చీలింది "అదుగో అదే రహస్య మార్గం" అన్నాడు మహారాజు.

"మళ్ళీ ఆమార్గం ఎలా మూసుకుపోతుంది మహారాజా" అన్నాడు రుద్రపాలుడు.

"బయట ఒక మీటవుంది. అది లాగితే ఈ మార్గం మూసుకుని మళ్ళీ గోడ ఎప్పటిమాదిరిగానే అతుక్కుంటుంది" అన్నాడు మహారాజు.

"కోటలోంచి పంతొమ్మిదిమంది వ్యక్తులు బయటకొచ్చారు. మొదట తాము కిట్టేసిన గుర్రాలవద్ద కొచ్చారు. పంతొమ్మిదిమందీ పంతొమ్మిది గుర్రాలెక్కారు. యింకొగుర్రం అక్కడే వుంది. పంతొమ్మిది గుర్రాలు వేగంగా పట్టణంలో పరుగెత్తసాగాయి గుర్రాల డెక్కల చప్పుడు విని కొంతమంది ప్రజలు బయటకొచ్చారు వీరుల్లో దుమ్ము రేపుకుంటూ గుర్రాలు పరుగెత్తసాగాయి. కొంతమంది సిపాయిలుకూడా భయంగా నిలబడి చూడసాగారు. దొంగలతో కొట్లాడదామన్నా అవకాశం లేకపోయింది" ఒక సిపాయి తన మొలలోవున్న బాకుతీసి గుర్రాలపై ప్రయోగించే వ్యక్తులవైపు విసిరాడు. ఆ బాకు సూటిగా ఒక దొంగ భుజంలో దిగబడింది. చేతులో వున్న కళ్ళాలు పట్టుతప్పాయి. ఒక్కసారే కళ్ళాలు పట్టుకుని గుర్రం మీద స్వారీచేయసాగాడు, తెలతెలవారుతుండగా గుర్రాలన్నీ కొండ గుహకు సమీపించాయి. పంతొమ్మిదిమందీ గుహలోకి వచ్చారు. మహావీర్ సొరంగ మార్గంగుండా ఉక్కుకవచం గదివద్ద కెళ్ళి రెండుసార్లు చప్పట్లు కొట్టాడు. నల్లటి వ్యక్తి మహావీర్ ముందుకు వచ్చాడు. మహావీర్ "మాటే మూసే" అనగానే ఆ వ్యక్తి పెద్దతాళం చెవి నెత్తిన పెట్టుకొని వచ్చి గదితాళం తీశాడు. మహావీర్ ఆ గదిలో ప్రవేశించి ఉక్కు కవచాన్ని తీసి మంచం మీద పెట్టి దుప్పటికప్పి మళ్ళీ సొరంగ మార్గంగుండా గుహలోకి వచ్చాడు. మహావీర్ ఉక్కు కవచంమీద అనామానంగానేవుంది.

"నిన్న వుదయం గానీ, సాయంత్రంగానీ మనవద్ద వుల్లన్నగా నటించిన వ్యక్తి ఏదయినా కవచం తీసుకువెళ్లడం మీలో ఎవరైనాచూశారా" అన్నాడు మహావీర్.

"వల్లన్న ఏ కవచమూ తీసుకెళ్ళలేదండీ, మీరే కవచం వేసుకుని ప్రొద్దునే ఎక్కడికో వెళ్ళారు. అంతేగానీ యింకెవరూ కవచం తీసుకెళ్ళలేదు" అన్నాడొక అనుచరుడు.

"నేను కవచంతీసుకెళ్ళానా?అసంభవం. నేను చీకటిలోనే పనిమీద వెళ్ళాను. ఒహుళా ఆ వల్లన్నగా నటించినవాడే ఉక్కుకవచం వేసుకుని నాలా మాట్లాడి మీ కళ్లుగప్పి వెళ్ళి వుంటాడు. అయితే మరి కవచం తీసుకెళ్ళినవ్యక్తి ఎళ్ళీ మన గుహ కెందుకు వచ్చి వుంటాడు." అన్నాడు మహావీర్.

"సర్దార్ ఒకవేళ అసలు కవచాన్ని ఎక్కడన్నా దాచిపెట్టి అటువంటి కవచమే యింకోటి తెచ్చి మీకు అనుమానం కలగకుండా వుండటానికి ఆ గదిలో పెట్టివుంటాడు" అన్నాడొక తెలివిగల దొంగ.

"అయితే నేను గదిలోపెట్టిన కవచం అసలు ఉక్కుకవచం కాదంటావా" అంటూ మహావీర్ చేగంగా సొరంగ మార్గంగుండా ఉక్కుకవచం వున్న గదివద్దకు పరుగెత్తాడు. దబదబకొపంగా నాలుగుసార్లు చప్పట్లుకొట్టాడు. నల్లటి వ్యక్తి మహావీర్‌కు ఎదురుగా నిలబడ్డాడు. "తలుపు తియ్యి" అంటూ మహావీర్ కోపంగా అన్నాడు. నల్లటి వ్యక్తి మాట్లాడకుండా రాయిలా నిలబడ్డాడు. "నిన్నే రా నల్లగాడిద! తియ్యరా తలుపు" అంటూ మహావీర్ బిగ్గరగా గదులు మారుమ్రోగేలా కేకపెట్టాడు. ఆ వ్యక్తిమాత్రం అసలు కదలనేలేదు. మహావీర్‌కు చప్పున ఏదో జ్ఞాపకంవచ్చి "మాటేమూసే" అన్నాడు. నల్లటివ్యక్తి అక్కణ్ణుంచి వెళ్లి పెద్దతాళంచెవి నెత్తిన పెట్టుకొచ్చి గదితాళం తెరిచాడు. మహావీర్ గదిలోకి ఆతృతగా దూకాడు మంచాన్ని సమీపించి ముసుగులాగేసి ఉక్కుకవచాన్ని రెండుచేతులా పట్టుకుని బలంగా నేలకేసి కొట్టాడు. కవచం కొంచెం చిల్లింది అలా రెండుమూడు సార్లు నేలకేసి కొట్టడంతో కవచం, ముక్కలు ముక్కలుగా విరిగిపోయింది. "మోసం వచ్చిమోసం" అంటూ గది ప్రతిధ్వనించేలా మహావీర్ కేకలుపెట్టుకుంటూ, సొరంగమార్గం గుండా తన అనుచరులు కూర్చునివున్న గుహలోకి వచ్చాడు.

"వాడెవడో మనన్ని మోసం చేశాడు. ఒకవేళ వాడే రుద్రపాలుడేమో. వాడి దగ్గరున్న కత్తిమీదవాడి పేరే వుంది. కానీ ఆ విధవ నేర్పుగా ఏదో కథచెప్పి నన్ను మోసం చేశాడు. దారిలో మనకొక గుర్రం కన్పించింది. అదికూడా వాడిదే అయి వుంటుంది. ఆ గుర్రాన్ని అక్కడ దాచిపెట్టి మారువేషంతో మన గుహలో ప్రవేశించాడు. నా ఉక్కు కవచం తీసుకెళ్ళాడు. వాడి రక్తం కళ్ళచూస్తాను నా ఉక్కు కవచం తెచ్చుకోవాలి" అంటూ మహావీర్ ఆఖరి వాక్యాన్ని ఉద్రేకంగా అన్నాడు. మహావీర్ కళ్ళు కోపంతో ఎర్రగా వున్నాయి. వుద్రేకంతో పిడికిలి బిగించాడు. అంతకు ముందెన్నడూ, దొంగలు, మహావీర్ అంత కోపంగా వుండగా చూడలేదు.

"సర్దార్ ఆ ఉక్కుకవచాన్ని నేను తెచ్చి మీ పాదాలముందు పెడతాను" అన్నాడొక దొంగ.

"నీకు నామీదవున్న భక్తివిశ్వాసాలకు నేనెంతో సంతోషిస్తున్నాను. కానీ, నా ఉక్కు కవచాన్ని నా యంతట నేనే తెచ్చుకోవాలి. మీరంతా యిక్కడే వుండండి" అంటూ మహావీర్ గుహలోంచి బయటకొచ్చాడు. తూర్పుదిక్కున సూర్యుడు అప్పుడే ఉదయించాడు. ఆకాశంలో పక్షులు ఆహారంకోసంబయలుదేరాయి. దూరాన ఒక కుంచేలుపిల్ల, జింకపిల్లా ఆడుకుంటున్నాయి.

మిగతా పద్నలుగురు దొంగలు కూడా బయటకొచ్చారు.

"సర్దార్ మీరు యిప్పుడే వెళ్ళతలుచుకున్నారా" అన్నాడొక దొంగ.

"అవును యిప్పుడే ఈక్షణానే" అన్నాడు మహావీర్ నిశ్చలంగా.

"సర్దార్ యిలా వెళ్ళడం మంచిదిగాదు. మారువేషంవేసుకుని వెళ్ళండి" అన్నాడొకదొంగ.

"సరే మారువేషం వేసుకునే వెళతాను. మరి ఏవేషం వేసుకుంటే బాగుంటుందో మీరే చెప్పండి" అన్నాడు మహావీర్.

ఒకదొంగ రెండు క్షణాలు ఆలోచించి "బ్రాహ్మణుడి వేషం వేసుకుని వెళ్ళండి. మిమ్మల్ని బ్రహ్మదేవుడు కూడా గుర్తుపట్టలేడు" అన్నాడు.

(ఇంకావుంది)

మాతృభాషలో విద్యాబోధన

(3 వ పేజీ తరువాయి)

సరళిలో రోడ్డు, పోస్టు, పెన్ను, రైలు, లాంటి పదాలు ఏ భాషవారని ఆలోచించే, మనవని నమ్మకంతోనే వాడుతున్నాం? అదేవిధంగా శాస్త్ర విషయాలు ప్రజల పరమయ్యేసరికి ఆ గ్రంథస్థగా వచ్చే పదాలూ మనవే అవుతాయి. అప్పుడుగూడా సెంట్రల్ స్టేషన్‌కు బదులుగా "నడిబొడ్డు బొగబండి నిలచుశావు" అని వ్రాసుకొనే ధాంధసులుంటే వారిదోవ వారిదీ లోకందారి దాందీనూ. వీటన్నిటిని తన దారినుంచి తొలగేసుకొని యువతరం నూతనశకం ముందుకే వెళ్తాయి. ఇలా పరభాషాపదాల కూర్పును వ్యతిరేకించే ఇంగ్లీషు అభిమానులుగూడా వుండడం గూడా జూస్తాం. వారు ఇంగ్లీషులో అనేక పారిభాషిక పదాలు ఇతర భాషల్లోవనీ, వారి పుస్తకాల్లో శాస్త్రాల్లోవన్నీ లాటిన్, గ్రీక్ పదాలే నని తెలుసుకుంటే అవే సంకేతాలన మన మాతృభాషలలోకి తెచ్చుకుంటే సరిపోతుందనుకోరూ?

కాని ఇంగ్లీషులో నేడున్న సాంకేతికాలన్నీ గూడా మనభాషలో కెరువు తెచ్చుకోవాలని కూడాకాదు నా భావం. మన పదజాలంతో సాధింపలేని సాధించినా సాంకేతికంగా వాటి చేత సక్రమంగా 'ధ్వనింప' జేయలేని వాటిని తెచ్చుకోవాలనే నా వుద్దేశ్యం. అయితే సాంకేతిక పదాలు కొంతమేరలంగా మాతృభాషలో మారడం కంటుపడగూడదనేది చెప్పడమే నా లక్ష్యం. ఇక బోధనకు తగినంతగా మన భాష వుందా అంటే నిర్వివాదంగా మన భాష వుందా అంటే నిర్వివాదంగా తరంలో మనభాష మన కుపయోగిస్తోందా? లేదా? మరి బోధనకు ప్రత్యేకత అవసరం లేదుగదా?

రెండోవాదన. ఇతర మాతృభాష ప్రాంతాలకు విద్యావసరాలకు వెళ్ళే విద్యార్థులను గూర్చి దీనికి సమాధానం చెప్పేముందు ఇతర ప్రాంతాలకు విద్యార్థుల విద్యావలసి లెందుకు జరుగుతున్నాయని తెలుసుకోడం నుంచిది.

1. ఆయా ప్రాంతాలలో సీట్లు దొరకక.

2. ప్రత్యేక కోర్సులు అందుబాటులో లేక

3. కొన్ని కోర్సులలో ఇతరయూనివర్శిటీలు సాధించిన ప్రత్యేక అభివృద్ధి దృష్ట్యా.

మొదటిదానికి అందరూ సులభంగా పరిష్కారమార్గం చూపుతారు. సీట్లు కొరతను, వాటిని పెంచడంద్వారా తీర్చి ఇతర యూనివర్శిటీలలో కలిగిన ప్రత్యేక ప్రయోజనాలను అన్ని ప్రాంతాలలో కలిగిస్తే ఈ కారణంగా జరిగే వలసలు తగ్గుతాయి. పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు గుంటూరు అనంత పురంలలో ప్రారంభించాలనే వుద్దేశం లక్ష్యం యిదే. దానికితోడు, యిప్పటి పోస్టుగ్రాడ్యుయేట్ సీట్ల పెంపకం అనేది దీనికి తోడించాలి.

రెండవది. ప్రతి యూనివర్శిటీలోనూ తనవద్ద లేక యితరచోట్ల లభ్యమయ్యే కోర్సులను ప్రారంభించాలి అందుకుగాను ప్రతి అనుబంధ కళాశాలలోనూ ఒక్కొక్క ప్రత్యేక కోర్సు ప్రారంభించాలని ఆదేశిస్తే, వాటిమనుగడను కాపాడడమేగాక, ప్రత్యేక వ్యక్తి త్వాన్ని కూర్చినట్లు అవుతుంది.

ప్రత్యేక కోర్సులకు యితర ప్రాంతాల కాలేజీలకు వెళ్ళే విద్యార్థుల శాతం చాలకొద్దిగనుక ముందుగానే ఆయా భాషలు నేర్చుకొనే జాగ్రత్త ఆయా విద్యార్థులు వ్యక్తిగత బాధ్యతగాతీసుకోవాలి. అవయితే అభ్యాసాలు నేర్చేబాధ్యతను ప్రతి కాలేజీలోనూ తీసుకోవాలి. అంతేగాని ఈ 'కొందరి కోసం' అందరూ, మిడిమిడిజ్ఞానం భాషా విషయాల్లో సాధించాలనడం న్యాయమూగాదూ' ప్రజాస్వామికమూ గాదు. ఇందులోనూ సాంకేతిక పదాలలో వివిధ భాషలలో ఏకీభావముంటుందిగనుక అర్థం చేసుకోడానికి వ్యక్తీకరణకు మాత్రమే అతను ఆయా భాషలలో ప్రావీణ్యత సాధించాలి. అతను కోరుతున్న ప్రత్యేక సౌకర్యాలద్వారా ఈ అదనపు బాధ్యత నతడంగీకరించడం భావ్యం.

ఇతరదేశాల కాళ్ళే వారి స్థితేమిటనే ప్రశ్న. ఎంతశాతం విద్యార్థులు వెళ్ళగలుగుతున్నారు? చాల కొద్దిగుండే. భవిష్యత్‌లో మన అవసరాల దృష్ట్యా ఎక్కువమంది వెళ్ళవలసిన అవసరం రాగలదనేది ఒకవాస్తవం. "కొద్దిగుండి"లో ఒక రకం మార్పురాగలదేగాని వారు మొత్తంలో తక్కువ భాగంగానే వుంటారు. కొద్దిగుండితై అందరూ బాధపడ నవసరం లేదనే న్యాయమైన, ప్రజాస్వామికమైన, వాదాన్నంగీకరిస్తేచాలు ఇక ఈ'ఇతర' దేశాల్లో ఎన్ని బోధనాభాషగాఇంగ్లీషు కలిగి వున్నాయనేది ఒకసమస్య. ఇలా ఉన్న దేశాలలోకన్న యితర దేశాల్లో శాస్త్రీయ విజ్ఞానం మరీ అభివృద్ధి అయ్యింది. మరి ఈ దేశాల కెళ్ళినవారి స్థితేమిటి? ఈనాడు జర్మనీ సోవియట్ యూనియన్, జపాన్, ఫ్రాన్సులలోగూడ మన విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఆదేశాల కెళ్ళిన మన విద్యార్థులు ముందు అటు నెలలలో వారిభాష నేర్చుకొని సాంకేతిక పదాల ఏకీభావాన్ని శిక్షణ కొంతకాలంలో పూర్తిచేసుకొస్తున్నారు. ఈ పరిస్థితిలో నదేశంలో బోధనా భాష ఏది? అనే ప్రశ్న వుత్పన్నం కాదు. ఇంగ్లీషు బోధనాప్రాంతాల కెళ్ళనలచుకొన్న వ్యక్తులు చిన్నప్పటి నుండే Optional (అభిమాన) విషయంగా ఇంగ్లీషు చదువుకొనే సౌకర్యం వుంటుంది.

దీనితో సాధారణవ్యక్తిని సంతృప్తి పరచగలంగాని స్వార్థంతో యోచించే వారి పొంకేకు లుండనే వుంటాయి. ఇంగ్లీషుకూ-అభివృద్ధికీ ముడిపెట్టి వారోకేకు వేస్తారు వీరు. దీనికి తీవ్రాభివృద్ధే సమాధానం యిస్తుంది. మన వ్యాపారాదికాలలో పనిచేసే అకౌంటెంట్లు ఎందరు ఇంగ్లీషు అకౌంటింగ్ విధానం నేర్చుకొన్నవారున్నారు మరి సాధారణ వ్యాపారాదులలో దారి పొత్ర నిర్వహించడానికి ఇంగ్లీషు రాకపోవడం అడ్డురావడంలేదే! ఈనాడు సోవియట్ యూనియను శాస్త్రీయ విజ్ఞానంలో ఉరకలతో పయనిస్తూ అన్ని దేశాలను వెనకేసింది ఈ 41 సంవత్సరాల అభివృద్ధి ఇంగ్లీషువల్